Www.telanganasahithi.com

RNI:TELTEL/2015/64477

# తెలంగాణ సాహితి

TELANGANA SAHITHI TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROME : MAHABUBNAGAR

విలేకరులు కావలెను

తెలంగాణ సాహితి

తెలుగుదినపత్రిక

Contact : 8247569876

సంపుటి : 09 | సంచిక : 281 | బుధవారం 07 - 08 - 2024 | ఎడిటర్ :ఎం.మనోహర్ గౌడ్ | పేజీలు: 04 | వెల : 02/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham

## జయశంకర్ సార్‌కు బిఆర్ఎస్ నివాళి

గత స్మృతులను నెమరేసుకున్న నేతలు



హైదరాబాద్,అగస్ట్6(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని ధారబోసారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యక్తికి సార్ చేసిన కృషి అనిర్వచనీయమని చెప్పారు. స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమని, స్ఫూర్తి మరచిపోలేనిదని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. పుట్టుక మీది.. చావు మీది.. బతుకంతా తెలంగాణది అని కీర్తించారు. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం సాగిందని, రాష్ట్ర ప్రగతి ప్రస్థానం కొనసాగుతున్నదని చెప్పారు. పుట్టుక మీది.. చావు మీది.. బ్రతుకంతా తెలంగాణది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మా ఘన నివాళులు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది.. వారి స్ఫూర్తి మరిచిపోలేనిది. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానం. జోహార్ జయశంకర్ సార్! జై తెలంగాణ అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ స్వరాష్ట్ర

మిగతాది 2 లో...



## టీడీపీ హయాంలో రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు

### యూట్యూబ్ సీఈఓతో చర్చించినట్లు సిఎం వెల్లడి

అమరావతి,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): ప్రపంచస్థాయి టెక్ దిగ్గజ సంస్థలను, పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకుని రావడమే లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఏపీఏసీ హెడ్ సంజయ్ గుప్తాలతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుపై వారితో చర్చించినట్లు చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. వారిద్దరితోనూ ఆన్‌లైన్ వేదికగా భేటీ కావడం ఆనందంగా ఉందని సీఎం పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నైపుణ్యాభివృద్ధి, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను ప్రోత్సహించేందుకు స్థానిక భాగస్వాముల సహకారంతో ఈ అకాడమీ ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయబోయే మీడియా సిటీకి సాంకేతిక సహకారం అందించే అవకాశాలపైనా వారితో చర్చించినట్లు పేర్కొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి


మంత్రిపొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



సిద్ధిపేట,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ భూముల కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి మంత్రి పొన్నంప్రభాకర్. సూచించారు. ప్రజలు కూడా భూముల రోణలో భగస్వాములు కావాలన్నారు. ఎన్నికల వరకు రాజకీయాలు ఉండాలని..తర్వాత అభివృద్ధే లక్ష్యంగా ఉండాలని సూచించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో కొత్త చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాజకీయ లకు అతీతంగా ప్రజాపాలన సాగుతుందన్నారు. ప్రభుత్వానికి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని చెప్పారు. స్వచ్ఛదనం పచ్చదనం నిత్య జీవితంలో బాగం కావాలని సూచించారు పొన్నం. నిరంతరం పర్యావరణ పరిరక్షణపై అందరు భాగస్వామ్యం కావాలని చెప్పారు. అందరు మొక్కలు నాటాలి,దానిని కాపాడాలని చెప్పారు. హుస్నాబాద్ కొత్త చెరువు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత రోడ్లకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

## రుణమాఫీ అమలులో తకరారు

వేలాదిగా రైతుల ఫోన్లు: కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం జరిగింది. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా', స్థానిక సంస్థల ఎన్నిలకపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అలాగే మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళి అర్పిచారు. తెలంగాణ ఏర్పాటులో ఆమె కీలక భూమిక పోషించారని

మిగతాది 2 లో...

## ప్రతిపక్షనేతగా కూడా జగన్ అనర్హుడు

- ప్రజలే అలా తీర్పు ఇచ్చినా బుద్ధి మారలేదు
- ప్రతిపక్ష హోదా, భారీగా భద్రత కావాలనుకోవడం తగదు
- గతంలో కాల్వలను కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): జలవనరుల శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సీక్షించారు. నీటి వనరుల వినియోగం,ప్రాజెక్టుల తీరుపై సమీక్షించారు. ఇందులో మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు జి. సాయిప్రసాద్, ఎవి రాజమౌళి, ఎం. వెంకటేశ్వరరావు, సిఇలు, ఎస్ఇలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా కూడా ఉండటానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అర్హత లేదని ప్రజలు ప్రజా తీర్పు ఇచ్చారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు. అయినా ప్రతిపక్ష హోదా కావాలని, భారీగా భద్రత కావాలని కోరుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదన్నారు. ఇప్పటికి జగన్ పద్ధతిలో మార్పు రావడం లేదని మంత్రి నిమ్మల విమర్శించారు. ఆఫ్ఘనిస్తాన్, అమెరికాను బెదిరించినట్లు ప్రభుత్వాన్ని జగన్, వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు.



జగన్ సింహం అని ఆ పార్టీ నేతలు అన్నారని... వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఒక విషసర్పం ఇద్దరు క్రూరమైన ప్రవృత్తి గలవారని ఆక్షేపించారు.

## దాడులు ఆపి పాలనపై దృష్టి పెట్టండి

### రాష్ట్రంలో గవర్నర్ పాలన కోరుతాం:మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

- రాష్ట్రంలో గవర్నర్ పాలన కోరుతాం
- అవసరమైతే సుప్రీంలో పిటిషన్ వేస్తా
- విజయవాడలో బాధితులకు జగన్ పరామర్శ





అమరావతి,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో దాడులు ప్రోత్సహించడం ఆపి గవర్నెన్స్ మీద ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదని ప్రశ్నించారు.గవర్నర్ జోక్యం చేసుకొని దాడులను అరికట్టాలని కోరారు."రాష్ట్రంలో వ్యవసాయం దుర్భర స్థితిలో ఉంది. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు ఇప్పటి

మిగతాది 2 లో...

## ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన వ్యక్తి జగన్

ప్రజాస్వామ్యాన్ని అమ్ముకున్న చంద్రబాబు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కొనేందుకు కుట్ర: బొత్స



అనకాపల్లి,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): ప్రజాస్వామ్యాన్ని నమ్మిన వ్యక్తి వైఎస్ జగన్ అని.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి చంద్రబాబు అంటూ వ్యాఖ్యానించారు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. మంగళవారం ఆయన నర్సీపట్న నియోజకవర్గ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో మాజీ మంత్రులు బూడి ముత్యాల నాయుడు, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, ఉమా శంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.వైఎస్సార్‌సీపీకి 600 పైగా సభ్యుల బలం

మిగతాది 2 లో...

# రుణమాఫీ అమలులో తకరారు

అన్నారు. ఇకపోతే భాజపా కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని కిషన్ రెడ్డి అన్నారు. దీనికి వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి చెబుతున్నారు. రుణమాఫీ కాకపోవడంతో వారంతా ఆందోళనలో ఉన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏంటో తెలియట్లేదని రైతులు చెబుతున్నారని అన్నారు. వచ్చే నాలుగన్నరేళ్లు భాజపా నేతలు కష్టపడి పనిచేయాలి. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి 36 శాతం ప్రజలు ఓట్లు వేశారు. ప్రజల తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పనిచేద్దాం. ఆగస్టు 15న ఎర్రకోటపై 11వ సారి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయ నున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# జయశంకర్ సార్‌కు బిఆర్ఎస్ నివాళి


స్ఫూర్తికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయులని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్‌ది ప్రత్యేక స్థానమని వెల్లడించారు. జయహో జయశంకర్ సర్.. పిడికిలెత్తి పలుకుతోంది తెలంగాణ జోహార్ అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇక జయశంకర్ సార్ జయంతిని హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మండలిలో బీఆర్ఎస్ ఎల్పీ నేత మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నేతలు దేవీ ప్రసాద్, వాసుదేవ రెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

# ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన వ్యక్తి జగన్

ఉందని.. కూటమికి 200 మంది సభ్యుల బలం మాత్రమే ఉందని బొత్స అన్నారు. రెండు పార్టీల మధ్య 400 ఓట్లు తేడా ఉందన్నారు. "ఎంపీటీసీ జెడ్పీటీసీల గౌరవాన్ని కాపాడే బాధ్యత మాది. డబ్బుతో ఓట్లు కొనాలని చంద్రబాబు చూస్తున్నారు. ఓట్లు కొనడం ప్రజా స్వామ్యంలో మంచి పద్ధతి కాదు. గతంలో టీడీపీ కంటే 50 ఓట్లు తక్కువగా ఉంటే పోటీ నుంచి తప్పుకున్నాము" అని బొత్స పేర్కొన్నారు."సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారు.. ఎన్నికల తరువాత రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని చెపుతున్నారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ఎన్నికలకు ముందు చంద్రబాబుకు తెలియదా?" అంటూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

# మతంపేరుతో ప్రజలు మధ్య చిచ్చు

- కేసీఆర్ ఎన్నడైనా పెట్టుబడుల కోసం విదేశాలకు పోయిందా?
- పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి




**హైదరాబాద్,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ):** భూ దందాలకు కేరాఫ్ బీజేపీ అని, కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏంటని పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాది రాయి వేస్తే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఫైర్?అయ్యారు. గాంధీభవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. 'తెలంగాణకు పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందం అమెరికాలో పర్యటిస్తుంది. గత సర్కార్ కాకి లెక్కలతో కోట్ల రూపాయలను దోచుకుంది. గతంలో సీఎంగా అన్న కేసీఆర్ ఎప్పుడైనా పెట్టుబడుల కోసం విదేశీ పర్యటన చేశారా? స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఉపాధి. ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. బీజేపీ, మోదీ రాష్ట్రానికి చేసింది ఏమి లేదు. కేంద్రం పదేండ్లు ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. ధర్మంపేరుతో బీజేపీ నేతలు భూ కుంభకోణాలు చేస్తున్నారు. రక్షణ భూములను కొట్టేశారు. స్కిల్ యూనివర్సిటీ పేరుతో భూదందా చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపణలు చేస్తున్నారు. పాదయాత్ర పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే కదా ఆయన్ను బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ పోస్ట్ నుంచి తప్పించింది. మతంపేరుతో రాష్ట్రంలో ప్రజలు మధ్య చిచ్చుపెడుతున్నారు' అన్నారు.

# నియంతలకు కాలం చెల్లక తప్పదు

**అవినీతి, అక్రమార్కులను ప్రజలు సహించరు**

**సిపిఐ జాతీయకార్యదర్శి నారాయణ**




**భద్రాద్రికొత్తగూడెం,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ):** రాజకీయాల్లో గర్వం, అవినీతి, నియంతృత్వం ఉన్నవాళ్లు ఎప్పటికీ బాగుపడరని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. చుంచుపల్లి మండలంలో రజబ్ అలీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు పట్టిన గతే సీఎం రేవంత్ రెడ్డి కి పట్టనుందా అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షం లేకుండా చేద్దామనుకున్న కేసీఆర్, జగన్ లకు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టనుందన్నారు. చంద్రబాబు, కేసీఆర్, జగన్ , రేవంత్ రెడ్డి అందరూ కూడా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్ లో ప్రతిపక్షం లేకుండా చేసిన ప్రధానమంత్రి షేక్? హసీనాను ప్రజలు దేశం నుంచి తరిమికొట్టారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేసిన జగన్ ను ఏపీ ప్రజలు పక్కన పెట్టారన్నారు. అధికార మదంతో వ్యవహరించిన కేసీఆర్ నూ పక్కన పెట్టారని ఆయన చెప్పారు. రౌడీలు చట్టసభల్లో వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో కాకుల మధ్య కోకిల లా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ వ్యవస్థకు మోడీ లబ్ధి చేకూరుస్తున్నాడని, రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని ఆయన మండిపడ్డారు. మోడీ అన్ని ప్రతిపక్షాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా బీజేపీ బలహీన పడిందన్నారు. చంద్రబాబు, నితీశ్? కుమార్‌ల సహకారంతో బ్లాక్ రాజకీయాలతో మూడోసారి పీఎం అయ్యాడని ఆయన విమర్శించారు.

# ప్రతిపక్షనేతగా కూడా జగన్ అనర్హుడు

సకల శాఖ మంత్రిగా సజ్జల వైసీపీ ప్రభుత్వంలో పని చేశారని గుర్తుచేశారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జగన్ ఆయన పద్ధతిపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పరామర్శల పేరుతో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఆయనకు లేదని అన్నారు. ఆస సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యంలను ఎలా చంపారో అందరికీ తెలుసునని చెప్పారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే వీలు ఉంటుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా సమస్యలను తెలియజేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం దగ్గర అభివృద్ధికి సరిపడినంతా నిధులు లేకపోయినా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి లోకేష్ తన శాఖలో మంచిపేరు సంపాదించారని తెలిపారు. అందుకే ఆయనపై అక్కసుతో మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో రిజర్వాయర్‌లు అన్నీ జలకళను సంతరించుకున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. జూలై నుంచే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. రాయల సీమకు తాగు, సాగు నీరు పుష్కలంగా అందిస్తున్నామని అన్నారు. నాగార్జున సాగర్ పరిధిలో సురక్షితమైన తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ వద్ద జలకళ సంతరించుకుందని వివరించారు. వరద నీరు సముద్రంలోకి వెళ్లకుండా ట్యాంక్‌లు నింపుకోవాలని సూచించారు. కొన్ని కాల్వల్లో వృక్షాలు నిండి ఉన్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్‌లు ఆయకట్టు ఆఖరి ఎకరం వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖను జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లు మూత వేశారని ఆరోపించారు. ఐదేళ్లలో ఇరిగేషన్ అధికారులు తమ పనులే మర్చిపోయిన పరిస్థితి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. నీటి విడుదల విషయంలో కృష్ణా బోర్డు ఎస్ఈ నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. గతంలో పట్టిసీమ, కృష్ణా, బ్యారేజ్ వద్ద నీటిను రెండు కెనాళ్ల ద్వారా పంపమని, అయితే ఇప్పుడు అలా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, రైతులు వద్ద ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. ఎంత నీరు విడుదల చేస్తున్నారని అడిగితే లేని పోని సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. నిన్న గట్టిగా అధికారులను ప్రశ్నిస్తే 11 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే వదిలామని చెప్పారని అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఉన్న నీటిని ఉపయోగించలేదని పై నుంచి విడుదల చేయలేదని అన్నారు. ఈ విషయంపై సీరియస్‌గా ఉన్నామని, ఎస్ఈ ప్రసాద్ బాబును ఈఎన్సీకి సరెండర్ చేయాలని అదేశించామని అన్నారు. నిర్లక్ష్యంతో ఉన్నఅధికారులను వదిలేది లేదని హెచ్చరించారు. ఈ శాఖకు అనుగుణంగా అధికారులు పని చేయాల్సి ఉందని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. డిపార్ట్‌మెంట్ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తమకు సలహాలు, సూచనలు ఇస్తున్నారని అన్నారు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలని చూస్తున్నామని, అయితే కొన్ని చోట్లా గండ్లు పడుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వర్షాలు బాగా పడడంతో రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నిండుతున్నాయని రామానాయుడు అన్నారు. ఎన్నడూ లేనంతగా అన్ని ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటి మట్టాలు ఉన్నాయని తెలిపారు. రాయలసీమకు సాగు, తాగు నీరు అందిస్తున్నాం. ముందుగా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపుతున్నాం. జగన్ ఐదేళ్ల కాలంలో కాల్వల్లో పూడికలు కూడా తీయలేదు. కాల్వలకు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. జగన్ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ అధికారులకు పనిలేకుండా పోయిందని విమర్శించారు. ఈస్ట్, వెస్ట్ కెనాల్ ఎస్ఈ ప్రసాద్‌బాబుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. నీటి విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఈ బదిలీకి మంత్రి ఆదేశించారు.

# దాడులు ఆపి పాలనపై దృష్టి పెట్టండి





వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు. రైతులు,బడులకు పొయే పిల్లలని మోసం చేశాడు.ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకుంటున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్రంలో ఫీజులు కట్టలేని పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన ప్రతి హామిని అమలు చేశాం" అని జగన్ తెలిపారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది. ఏంజరుగుతుందో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రౌడీయిజం పెరిగి పోయింది. దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రం, దేశం దృష్టికి దాడుల అంశాన్ని తీసుకువెళ్తాను. ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు తలుపు తడతా. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అన్ని పక్షాల దృష్టికి తీసుకువెళ్తా" అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.కేవలం ఆధిపత్యం చాటడం కోసం ఒక పథకం ప్రకారం నవాబ్‌పేట్ దాడి ఘటన జరిగిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలిద్దరినీ మంగళవారం సాయంత్రం విజయవాడ ఆస్పత్రిలో జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "నవాబ్‌పేటలో ప్లన్ ప్రకారమే కర్రలతో కొట్టారు. సుమారు 20 మంది కలిసి దాడి చేశారు. ఇలాంటి ఘటనలతో చంద్రబాబు ఏం సాధిస్తారు?. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిమ్మల్ని ఆదుకుంటూ వచ్చాడు. కానీ, ఇప్పుడు రాషష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పింది. చివరకు.. మహిళలు, చిన్నారులపైనా అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇష్టం వచ్చినట్లు దాడులు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరిస్తున్నా.. దాడులు ఆపాలి. ఇప్పటికైనా గవర్నర్ జోక్యం చేసుకోవాలి. గ్రామస్థాయి నుంచి భయానక పరిస్థితి కల్పిస్తున్నారు. ఈ అరాచకాలను రాజకీయ పక్షాలకు వివరించాం. జాతీయ స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పుడు గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. హైకోర్టుకు.. అవసరమైతే సుప్రీం కోర్టు దాకా వెళ్తాం. ప్రజల్లో కొత్తగా ప్రభుత్వం మీద వ్యతిరేకతకు కాస్తో కూస్తో టైం పడుతుంది. కానీ, చంద్రబాబు మీద వ్యతిరేకత చాలా వేగంగా పెరిగిపోతోంది. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి పాలన మీద దృష్టి పెట్టడం లేదు. మేనిఫెస్టోలో హామీల్ని నెరవేర్చడం లేదు. దాడుల్ని ప్రోత్సహిస్తున్నారు. స్కూళ్లు, ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేస్తానని మోసం చేశారు. పిల్లలను, అక్కాచెల్లెమ్మలను, తల్లులను.. ఇలా అందరినీ మోసం చేస్తున్నారు. పిల్లలు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ఇవేవీ జాప్యం కాలేదు. నంద్యాల ోనూ ఈ మధ్య రాజకీయ హత్య జరిగింది. ఈ శుక్రవారం అక్కడికి వెళ్తున్నా. ఇవాళ మీరు అధికారంలో ఉండొచ్చు. రేపు మేం అధికారంలోకి వస్తాం.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే.. అప్పుడు ఆగమన్నా మా కార్యకర్తలు ఆగే పరిస్థితి ఉండదని వైఎస్ జగన్ హెచ్చరికలు జారీ చేశారు.

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయండి

**వన మహోత్సవంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ 11.69 హరిత నిధులు**

**రాష్ట్ర అటవి, దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ.**



**వరంగల్,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ):** నగరంలో జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవి, దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం హన్మకొండ రోడ్ల భవసనాల శాఖ అతిథి గృహంలో నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటనలో ఆదేశించిన అభివృద్ధి పనులు, జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలసి అధికారులతో సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. జిడబ్ల్యు ఎం సి ద్వారా సాధారణ నిధులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, స్మార్ట్ సిటీ మిషన్ కింద 15వ ఫైనాన్స్ తదితర పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. కొనసాగుతున్న పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఇంకను పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ సిటీ కింద భద్రకాళి బండ్ వడ్డేపల్లి అభివృద్ధి పనులను, నియోజకవర్గానికి ఒకటి చెప్పున 4 స్టేడియాల ఏర్పాటు, రంగ సముద్రం బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై మంత్రి సమీక్షిస్తూ వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ఖమ్మం రోడ్డు నుండి ఆరేపల్లి వరకు 13 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని దీనికి సంబంధించిన భూ సేకరణ త్వరితంగా చేపట్టి ఐ ఆర్ ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు , అదేవిధంగా కొనసాగుతున్న భద్రకాళి మాడా విధుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు కాళోజి కళాక్షేత్రం పనులు దాదాపు 90% పూర్తయినాయని మిగిలిన పనులు పూర్తి చేసి సెప్టెంబర్ 9న కాళోజీ నారాయణ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు అటవీ శాఖ ద్వారా రూ 11.69 హరిత నిధులు మంజూరు చేశామని, అందులో వరంగల్ , హన్మకొండ జిల్లాలకు రూ 5.6 కోట్లు, ములుగు జిల్లాకు రూ 6 కోట్లు సమ్మక్క జాతర కు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వచదనం పచ్చదనం చివరి రోజు ఆగస్టు 9 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలు, విద్యా సంస్థల భాగస్వాములను చేసి అవెన్యూ ప్లాంటేషన్ చేసేలా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత జూన్ మాసంలో వరంగల్ పర్యావరణ సందర్భంగా ఆదేశించిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితులకు టౌన్షిప్ లో సదుపాయాలతో ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్, ఎయిర్పోర్ట్ భూసేకరణ తదితర పనులపై సమీక్షించి వేగంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రివర్యులు జిల్లాకు పర్యటీస్తున్న సందర్భంగా వీలైనంత అభివృద్ధి కార్యక్రమాలను మంజూరుకు చేసుకొనుటకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను కోరారు.

ఇట్టి సమావేశం లో అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖడే, బల్దియా ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర,రాజయ్య, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న శైలజ, హన్మకొండ, ఆర్డీవోలు రమేష్, కుడా పిఓ అజిత్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు. తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు.



**మహబూబ్ నగర్(తెలంగాణ సాహితీ)** మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ. డి. జానకి,ఆదేశాల మేరకు, ఎఆర్, అదనపు ఎస్పీ సురేష్ కుమార్ ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు తెలంగాణ సిద్ధీకర్త శ్రీ కొత్తప్పల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయంకర్ తెలంగాణ ఏర్పాటు విషయంలో అహర్నిశలు కృషి చేశారని, 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు వ్రాసిన. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడని. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ

## తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి .... మలిదశ ఉద్యమానికి దిక్సూచి



**మహబూబ్ నగర్(తెలంగాణసాహితీ)** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయం లోఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ... మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషి మరువలేనిదని, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ పాత్ర తెలంగాణ యావత్తు సమాజం ఎల్లపుడు గుర్తుపెట్టుకుందని ఆయన తెలిపారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు

## షాద్ నగర్ బూర్గుల రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**షాద్ నగర్ /తెలంగాణ సాహితి /ఆగస్ట్ 06** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల రైల్వే స్టేషన్ సమీపంలో నిన్న రాత్రి పది గంటల సమయంలో గుర్తుతెలియని రైలు బండిలో నుండి జారిపడి బ చనిపోయడు.వయసు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు. మరణించిన వ్యక్తి వైట్ కలరు ఫుల్ షర్ట్, వైట్ బనియన్, బ్రౌన్ కలర్ డ్రాయర్, బ్లాకు బురద కలరు జీన్స్ పాయింట్ ధరించి ఉన్నాడు. మృతుడు పాయింట్ జేబులో కోటర్ బాటిల్ కలదు.షాద్ నగర్ స్టేషన్ మాస్టర్ అభిదేశ్ ఫిర్యాదు మేరకు మహబూబ్ నగర్ రైల్వే ఎస్సై అక్బర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు ఈక్రింద నెంబర్ కి సమాచారం తెలుపగలరు . 9848090426 బాడీని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో భద్రపరచడం జరిగింది

## పదవి వీడ్కోలు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం.




**తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగష్టు07//:** ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారిని జడ్పిటిసి, ఎంపీపీ సభ్యులను జిల్లా పరిషత్ సిబ్బంది మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సత్కరించారు, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జడ్పిటిసి సభ్యులను సత్కరించారు, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్ లో జిల్లా పరిషత్ ఉద్యోగులను ఐదు సంవత్సరాలు పాటు పదవికి వన్నె తెచ్చే విధంగా సహకరించినందుకు వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉద్యోగులు, జడ్పిటిసిలు ఎంపీపీలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల వివిధ హోదాల్లో ఉన్న అధికారులు తదితరులు హాజరైనారు.

## ప్రత్యేకాధికారుల నియామకం

**జననేత్రం న్యూస్ ప్రతినిది ఆగస్టు07//:ఖమ్మం :** జిల్లాలోని 20 మండల ప్రజాపరిషత్ ల పాలకవర్గాల ఐదేళ్ల గడువు సోమవారంతో ముగిసింది. దీంతో ప్రత్యేకాధికారులను నియమిస్తూ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. మళ్లీ ఎన్నికలు నిర్వహించే వరకు వీరి పాలన కొనసాగనుంది. జిల్లాస్థాయి అధికారులే మండలాల ప్రత్యేకాధికారులుగా నియమితులయ్యారు.. వారి వివరాలు.. బోనకల్లు: విజయభాస్కర్ రెడ్డి (కార్మికశాఖ ఉప కమిషనర్), **చింతకాని:** కె.చందన కుమార్ (జిల్లా పౌరసరఫరాల అధికారి), **ఏన్కూరు:** ఆర్. సాయినాథ్ (ఏడీ, గనుల శాఖ), **కల్లూరు:** పి.సునీత (మార్క్ ఫెడ్ మేనేజర్), **కామేపల్లి:** బి.శ్యామ్ ప్రసాద్ రాజు(భూగర్భ జలశాఖ, డీడీ), **ఖమ్మం రూరల్:** జి. జ్యోతి (బీసీ సంక్షేమ అధికారి), **కొణిజర్ల:** కె.రామ్ గోపాల్ రెడ్డి (జిల్లా సంక్షేమ అధికారి), **కూసుమంచి:** జి. శ్రీలత (పౌరసరఫరాల సంస్థ డీఎం),**మధిర:** ఎ.శ్రీనివాస్ (జిల్లా ప్రణాళిక అధికారి), **ముదిగొండ:**ఎన్.విజయలక్ష్మి (గిరిజన సంక్షేమ శాఖ, డీడీ), **నేలకొండపల్లి:** సోమశేఖరశర్మ (డీఈఓ, ఖమ్మం), **పెనుబల్లి:** డి.శ్రీనివాసులు (ఏడీ, ల్యాండ్ సర్వే), **రఘునాథపాలెం:** మహమూది (జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి), **సత్తుపల్లి:** టి.సునీల్ రెడ్డి (జిల్లా యువజన క్రీడల అధికారి) **సింగరేణి:** కె.అజయ్ కుమార్ (జీఎం, పరిశ్రమల కేంద్రం), **తల్లాడ:** జి. రాజనర్సయ్య (మత్స్యశాఖ ఏడీ), **తిరుమలాయపాలెం:** ఎం.విజయనిర్మల (జిల్లా వ్యవసాయ అధికారి) **వేంసూరు:** హుస్సేన్ (సహాయ ఆడిట్ అధికారి), **వైరా:** కె.సత్యనారాయణ (సాంఘిక సంక్షేమశాఖ డీడీ), **ఎర్రుపాలెం:** డాక్టర్ బి. వేణుమనోహర్ రావు (జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి).

## మున్సిపల్ కార్మికులకు ఫుడ్ పాయిజన్



**షాద్ నగర్ /తెలంగాణ సాహితి /ఆగస్టు 6** షాద్ నగర్ పట్టణంలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా అపశృతి చోటుచేసుకుంది. మధ్యాహ్నా భోజనం సమయంలో మునిసిపాలిటీ ఏర్పాటు వారు చేసిన భోజనాన్ని చేసిన కార్మికులు 13 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా నాగన్న క్యాటరింగ్ కు ఆర్డర్ చేసిన మున్సిపాలిటీ అధికారులు ఎప్పటిలాగే భోజనాలను తెప్పించారు. అయితే వారు భోజనం చేశాక వాంతులు విరేచనాలు అవుతుండడంతో ఖంగుతున్నారు. స్థానిక సిపిఎం, సిఐటియు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజు, శ్రీను నాయక్ పద్మా రెడ్డి తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని కార్మికులను ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి చేర్చినట్టు చెప్పారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నను వివరణ కోరగా మధ్యాహ్నం కార్మికుల కోసం భోజనాలు తెప్పించామని ఎప్పటిలాగే నాగన్న క్యాటరింగ్ కు సంబంధించి ఆర్డర్ ఇచ్చామని చెప్పారు. ఏం జరిగిందో తెలియదు కానీ ఈ భోజనం చేసిన తర్వాత కార్మికులకు కొంత అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ప్రస్తుతం భోజనానికి సంబంధించిన శాంపిల్స్ కూడా సేకరించామని వాటిని ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. భోజనంలో ఏదైనా జరిగిందా లేక పచ్చదనం స్వచ్ఛదనంలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ ఎక్కువగా చల్లడం పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం వల్ల కూడా కొంత పరిశుభ్రత లేకుండా ఏమైనా జరిగిందా? అనే కోణంలో విచారణ చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న తెలిపారు. భోజనం నాసిరకమని తెలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నేత ఎన్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులను నాణ్యమైన వైద్యం అందించే విధంగా కార్పొరేట్ ఆసుపత్రికి తరలించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సరైన వైద్యమందకపోతే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## హైదరాబాద్ లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

**10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్.. 15 వేల మందికి ఉద్యోగాలు**



**తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగష్టు07//** అమెరికాలో సీఎంతో చర్చలు జరిపిన కంపెనీ ప్రతినిధి బృందం ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారుల బృందం కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ , కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. భేటీలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగా ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్? లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా

## నీరు ఆగుతున్న ప్రదేశాన్ని పరిశీలించడం జరిగినది



**తెలంగాణ సాహితీ ఆగష్టు07//** ఖమ్మం జిల్లాలో ఆ నీరు ఆగుతున్నటువంటి ప్రదేశానికి కాలువలో నీరు ఎక్కడి నుంచి వస్తుంది ఎక్కడినుంచి వరద నీళ్లు వస్తున్నాయి కాలువ ఎంత ఎత్తు ఉన్నది వెడల్పు ఎంత ఉన్నది అట్టి కాలువను ఎప్పుడు నిర్మించారు అనేది పరిశీలించడం జరిగినది ఆ సమస్యని తక్షణమే పరిశీలించేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించడం జరిగినది , శానిటేషన్ వర్కర్ తో మాట్లాడుతూ అక్కడ కాలువ పనులు పూర్తయ్యే వరకు కాలువలో ఎటువంటి చెత్తాచెదారం ఆగకుండా చూడాలని ఒకవేళ ఏమైనా ఆగిన యెడల దానిని తక్షణమే తీసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈఈ %డ% డిఇ అసిస్టెంట్ కమిషనర్ 25 డివిజన్ కార్పొరేటర్ పాల్గొనడం జరిగినది



## మానవత్వం చాటుకున్న గిద్దలూరు అర్బన్ సిఐ సోమయ్య..!



**తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగష్టు 07//:** గిద్దలూరు పట్టణంలో ఓ వృద్ధుడు చెత్త కుప్పలో పడి ఉన్న విషయాన్ని గుర్తించి గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్యకు సమాచారం అందించారు. దీంతో సిఐ సోమయ్య ఆదేశాల మేరకు వృదుడు ఉన్న ప్రాంతానికి చేరుకున్న పోలీసులు వృద్ధుడు ఉన్న పరిస్థితిని చూసి చలించి పోయారు.వృద్ధుడు మూగవాడు కావడంతో అతను ఎక్కడ నుంచి వచ్చాడో ఎందుకు ఇక్కడ ఉన్నాడో చెప్పలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గుర్తించారు. వృద్ధుడిని స్థానికంగా ఉన్నా సంజీవిని వృద్ధాశ్రమానికి తరలించి ఆశ్రయం కల్పించారు.వృద్ధుడి బంధువులు కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకునేందుకు సీఐ సోమయ్య ప్రయత్నించిన ఫలితం కనిపించలేదు. వృద్ధుడు తన కుటుంబ సభ్యులు పట్టించుకోరని ఇక్కడే అనాధాశ్రమంలో ఉంటానని సైగలు చేస్తూ పోలీసులకు తెలిపాడు. దిక్కు తోచని స్థితిలో పడి ఉన్న వృద్ధుడిని సీఐ సోమయ్య పోలీసు సిబ్బంది అనాధాశ్రమంలో ఆశ్రయం కల్పించడంపై స్థానిక ప్రజలు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## వీరనారి మణుల ఆధ్వర్యంలో నేడు గద్దర్ వర్ధంతి



**తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగష్టు07 ఖమ్మం //:** ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి మంగళవారం ఖమ్మం నగరంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో , కిమ్స్ హాస్పిటల్ సమీపంలో గల సమితి జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమ ఓ ప్రకటన లో తెలిపారు. గద్దర్ తొలి వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని తమ సంఘం నారీమణుల ఆశయ సాధన సమితి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి , నివాళు లర్పించడం, ఆయన గురించి స్మరించడం , కీర్తించడం కాకుండా, ఆయన కోరుకున్న మరో ప్రపంచం వైపు అడుగులు వేయడమే నిజమైన నివాళి అన్నారు

4

Www.telanganasahithi.com RNI:TELTEL/2015/64477

# తెలంగాణ సాహితి

TELANGANA SAHITHI TELUGU DAILY తెలుగు దిన పత్రిక PUBLISHED FROME : MAHABUBNAGAR

బుధవారం 07-08-2024

http://www.telanganasahithi.com

4

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అనూహ్య నిర్ణయం తీసుకున్నారు.

**సీబీఐ కోర్టులో తాను దాఖలుచ చేసిన డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ను ఉపసంహరించుకున్నారు.**

**నిజానికి ఈ పిటిషన్ దాఖలు చేశారు కానీ వాదనలు వినిపించలేదు.**


తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగస్ట్07 పదే పదే వాయిదాలు కోరారు. సోమవారం కూడా ఈ పిటిషన్‌పై రౌస్ అవెవ్యూ కోర్టు విచారణ జరిపింది. అయితే సీనియర్ లాయర్లు రానందున కేసు వాయిదా వేయాలని కవిత తరపు లాయర్లు కోరారు. దీంతో న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఎట్టి పరిస్థితుల్లోనూ వాదనలు వినిపించాలన్నారు. అయితే మంగళవారమే పిటిషన్ ఉపసంహరించుకుంటామని కవిత లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు కూడా అంగీకరించింది. అయితే కవిత హఠాత్తుగా డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకోవడం ఆసక్తికరంగా మారింది. సీబీఐ చార్జిషీటులో లోపాలు ఉన్నాయని కవిత ప్రధానగా ఈ డీఫాల్ట్ బెయిల్ పిటి,న్ దాఖలు చేశారు. కానీ ఇటీవల సీబీఐ చార్జిషీటును కోర్టు పరిగణనలోకి తీసుకుంది. కోర్టే పరిగణనలోకి తీసుకున్నప్పుడు లోపాలు ఉంటాయని ఎలా అంటారని న్యాయస్థానం ప్రశ్నించి.. పిటిషన్ ను




డిస్మిస్ చేసే అవకాశాలు ఉన్నాయని ఆమె తరపు లాయర్లు అనకోవడం వల్లనే ఈ పిటిషన్ ఉపసంహరించుకున్నట్లుగా తెలుస్

## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

**అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టిసిన హైకోర్టు**



తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగస్ట్ 07//: చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు .ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న హై కోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ,సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలలలో పారదర్శక మరియు హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని హై కోర్టు ఆదేశించింది.

## గ్రామాలలో పట్టణాలలో వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలి..

**వైద్య, పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి. వైద్య పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి.**






తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగస్టు07లిఖమ్మంజిల్లా//: ప్రతి ఏటా వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపించే డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు అవస్థలు పడాల్సి వచ్చిందని. సీజనల్ వ్యాధులను అరికట్టాలని పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ అన్నారు మంగళవారం స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో వేర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ వైద్య పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి గ్రామాలలో పట్టణాలలో దోమలు విరుగుడికి బీచింగ్ పౌడర్ పాకింగ్ చర్యలు చేపట్టాలని వీధులన్నిటినీ శుభ్రపరచాలని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆవుల మంగతాయి, ఎన్ వి రాకేష్ జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత నాయకులు ఝాన్సీ శోభ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ కు ఘననివాలి



తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగస్టు07 నిర్మల్ జిల్లా//: నిర్మల్ జిల్లాలోని నిర్మల్ పట్టణంలోని, టీఎన్ జీ ఓ భవనంలో ప్రజా గాయకుడు గద్దర్ గుమ్మడి విట్టల్ రావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు మరియు ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క కలిసి గద్దర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుచడి శ్రీహరీ రావు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేల రోజుల తర్వాత గద్దర్ అన్న మరణించిరని ఒక ప్రజా గాయాకులకు ఎన్నో సేవలుచేశాడుఅని విప్లవకారుడు గద్దర్ అన్న జోహార్లు అని నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్క జయంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందినికాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన గద్దర్ అన్న లేకపోవడం చాలా బాధాకరమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను, సారంగాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, రొడ్డ మారుతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి ఆలయాన్న దర్శించుకున్న జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్



తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగస్టు07//: నిర్మల్ జిల్లా ప్రతినిధి నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధిపుణ్యక్షేత్రమైన శ్రీమహా అడెల్లీ పోచమ్మఅమ్మవారిని జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సతీష్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ పండితులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కలిపిచ్చారు.తదుపరి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితో పాటు ఆలయా కాంట్రాక్టర్ లక్కడి జగన్మోహన్ రెడ్డి,సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, మరియు ఆలయ సీనియర్ అస్టెంట్ రమణరావు,పూజారి శ్రీనివాస్ శర్మలూ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అమర జీవి గద్దర్ ప్రథమ వర్ధంతి వేడుకలు



అచ్చంపేట, ఆగష్టు 06(తెలంగాణ సాహితి),: ఒక్క తెలంగాణ, అనకుండా ఆంధ్రా రాష్ట్రాలల అణగారిన, పేదలు, బడుగు,బలహీన వర్గాలకుజరుగుతున్న అన్యాయాలపై సాంస్కృతిక బృందం తో తన గళం,ద్వారాతెలంగాణ సాంస్కృతిక విప్లవ రచయిత, విప్లవగాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణం లోని అమర వీరుల స్తూపం ముందు మంగళ వారం రోజు సాంస్కృతిక, కళాకారులు,అభిమానులు, కళా కారుల సంఘాల ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యఅతిథిగావిచ్చేసి న ఎమ్మెల్యే, డాక్టర్.వంశీ కృష్ణ మాట్లాడుతూ అమరుడైన గద్దర్ మహాను బావుని చిత్ర పటానికి ఎమ్మెల్యే, డాక్టర్,చిక్కుడు. వంశీ కృష్ణ పూల మాలలు వేసి ఘనంగానివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అందరి వాడుగా కుల రహితంగా, దివంగత,ప్రజానాయకులు,ప్రజా యుద్ధ నౌక గద్దర్,ప్రథమవర్ధంతి ,దివంగత ప్రజా నాయకులు గద్దర్ కు మన నల్లమల్ల ప్రజలు,ప్రాంతంతో ఎంతో అవినా వభావ సంబంధం ఉందనిగుర్తుచేశా రు.గద్దర్ స్ఫూర్తితో ఎంతోమందికళాకారులు పోరాటాల రూపం లో అన్యాయాలను ప్రశ్నించడానికి, మా ఆటపాటలను, చూసినేర్చుకున్నారనికళాకారులు జ్ఞాపకంచేశారు.అచ్చంపేట పట్టణంలో గద్దర్, విగ్రహం ఏర్పాటుకు భూమి పూజచేశారు.తెలంగాణరాష్ట్రముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి గద్దర్ అవార్డులను రాష్ట్రప్రభుత్వంప్రకటించడం గర్వ కారణమనిఅన్నారు. త్వరలో ప్రభుత్వం గద్దర్ ను ఎప్పటికీ గుర్తుంచు కునేలా అవార్డులనుకూడాప్రకటిస్తున్నారనిఅనా న్నరు. గద్దర్ మహాను భావుడు తనచివరిసమయంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడం వలన చలో ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. గద్దర్ యొక్క సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ,స్మరించుకుంటూ వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. పాటకు పోరాటం నేర్పి తన గళంలో తూటాగా మార్చి అన్యాయం పై పోరాడటం లో ఎక్కుపెట్టిన తెలంగాణ సాంస్కృతిక శిఖరం గద్దరన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లనుఅర్పిస్తున్నాననిఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి. శ్రీనివాసులు, ప్రజాసంఘాలునాయకులు,కౌన్సిలర్లు, గద్దర్అభిమానులు,పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి

**తెలంగాణ విద్యావంతుల ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీహరి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ కి ఘన నివాళి**




షాద్ నగర్ /తెలంగాణ సాహితి /ఆగస్ట్ 6 షాద్ నగర్ పట్టణం లో తెలంగాణ విద్యావంతులవేదిక ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీహరి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ శ్రీ జయశంకర్ 90వ జయంతి వేడుకలను జరుపుకున్నారు.షాద్ నగర్ ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమం మొదలుపెట్టి తెలంగాణ సాధించడానికి ప్రవేశ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి ఆజమా బ్రహ్మచారిగా జీవించారని తెలియజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ఈ సందర్భంగా కొనియాడారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ప్రతీక రాజసాధన కోసం నిరంతరం కృషిచేసి ఆయన దృఢ సంకల్పం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న మనం మన వృత్తి ధర్మంలో సమయపాలను పరిచి ప్రతి ఒక్కరు తమ వృత్తి ధర్మాన్ని న్యాయం చేసినట్లయితే తెలంగాణ కోసం మనం కూడా సేవ చేసినట్లే అని ఈ సందర్భంగా కొనియాడారు.ఇటి ఈ కార్యక్రమంలో కాశిరెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది దీన శంకర్ రవి విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి లక్ష్మీ గానామృతం మ్యూజికల్ అకాడమీ అవార్డు

తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగష్టు07 ఖమ్మంజిల్లా//: నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి లక్ష్మీ గానామృతం మ్యూజికల్ అకాడమీ అవార్డు వరించింది. హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో సిటీ కల్చరల్ సెంటర్ కళాభారతిలో లక్ష్మీ గానామృతం మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో 7వ సీజన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా వెళ్లడం జరిగింది. ఈ అవార్డును దివ్యమూర్తి సంస్థ ఆర్గనైజర్ శ్రీమతి మొల్లి వెంకటలక్ష్మి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యమూర్తి తన ప్రసంగంతో పలువురిని ఆకట్టుకున్నారు.ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని దివ్యమూర్తి అన్నారు. ఇప్పటివరకు తనకు 41 అవార్డులు వచ్చాయని దివ్యమూర్తి తెలియజేశారు. 69 చోట్ల సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. నాగరాజు, ఎల్పి రావు, డాక్టర్ విజయకుమార్, కల్పనా రెడ్డి, విజయ, గాయకుడు జగన్, గాయకురాలు చిన్ని, తదితరులు

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

తెలంగాణ సాహితీ ప్రతినిది ఆగస్ట్07:ఖమ్మం జిల్లాలో మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకై చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను 80 శాతం పైన హాజరు వాళ్లను, 50 నుండి 80 శాతం మధ్య హాజరు, 50 శాతం లోపల హాజరు విద్యార్థులను మూడు విభాగాలుగా గుర్తించి, 50 నుండి 80 శాతం మధ్య హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి




కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టాలని, టిఎల్ఎం ల రూపకల్పన చేయాలన్నారు. ప్రతి సబ్జెక్ట్ పై, అంశంపై బెస్ట్ టిఎల్ఎం లను రూపొందించి పాఠశాలలకు అందజేయాలన్నారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, తమ పిల్లల చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. పేరెంట్, టీచర్ మీటింగ్ లు బాధ్యతగా నిర్వహించాలన్నారు. పిటిఎం లలో తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులతో వారి పిల్లల చదువుపై చర్చించాలన్నారు. డెమో తరగతులు నిర్వహించి, తల్లిదండ్రులకు చూపాలన్నారు. తరగతులు, పాఠశాల వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ప్రణాళిక చేయాలన్నారు. పాఠశాలల్లో స్థలం ఉన్నవాటిని గుర్తించి న్యూట్రీ గార్డెన్ల పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. గార్డెన్ నిర్వహణ పిల్లలు, ఉపాధ్యాయులు చేపట్టాలన్నారు. వచ్చే వారంలోగా ప్రతి మండలంలో కనీసం 15 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా మెరుగైన బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించే విధంగా చూడాలన్నారు. పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, పిల్లలు చక్కగా ఎదిగి ప్రయోజకులైతే, ఆయా పాఠశాలలకు, ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్. రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు,

